



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఏప్రిల్ 30, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

### ఇడి, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు

### ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన

ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

హైదరాబాద్,ఏప్రిల్ 29 : ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు

మిగతా 2 లో

# తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన

## కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు?

జైలులో కూటమి నేతలు సోరెన్, కేజ్రీవాల్.. వారికి అధికారమిస్తే అవినీతి పాలన

మేం గెలిస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దే

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



బీజేపీ ప్రధాని అభ్యర్థిగా మూడోసారి కూడా మోదీయే ఉంటారని, మరి ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రశ్నించారు. ఇండియా కూటమిలోని ముఖ్యనేతలు సోరెన్, కేజ్రీవాల్‌తో పాటు కవిత, మనీశ్ సిసోడియా జైలులో ఉన్నారని.. అలాంటి పార్టీల కూటమి అధికారంలోకి వస్తే పాలన ఏవిధంగా ఉ ంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు. మోదీ పాలనలో భారత్ ఖ్యాతి పెరిగిందని, దేశానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. సోమవారం మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియం, కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన జన సభలతో పాటు హైదరాబాద్‌లోని నిజాంపేట్‌లో జరిగిన రోడ్ షోలో నడ్డా మాట్లాడారు.

మహబూబాబాద్/కొత్తగూడెం, ఏప్రిల్ 29 : 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో కుంభకోణాలే వెలుగులోకి వచ్చాయని, కాంగ్రెస్ అంటేనే కుటుంబ పాలన అని నడ్డా విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలిందని అన్నారు. తాము ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేసి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఇతర వర్గాలకు ఆ రిజర్వేషన్లను బదలాయిస్తామని

మిగతా 2 లో



## కేంద్రంలో సంకీర్ణం.. బీజేపీకి 200 సీట్లు దాటవు

### రాష్ట్రంలో 12 సీట్లలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

తులం బంగారం తుస్సు.. అడిగితే కాంగ్రెస్ కస్సు

గ్యారెంటీలపై ఎన్ని ఒట్లు పెట్టుకుంటవ్ రేవంత్?

హరీశ్ సవాల్‌కు సీఎం ఎందుకు స్పందించలే?

సాగు-నీటి మంత్రులున్నా.. కాల్వల్లో నీళ్లేవి: కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 29 : ఈసారి కేంద్రంలో ఏర్పడేది సంకీర్ణ ప్రభుత్వమేనని, దాంట్లో కీలక పాత్ర పోషించేది బీఆర్ఎస్సేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు కూడా దాటే పరిస్థితి లేదని, యావత్ ప్రపంచం ఇదే విషయమై కోడై కూస్తున్నదని పేర్కొన్నారు. బీజేపీకి 370 స్థానాలు, ఎన్డీఏకు 400 సీట్లు వస్తాయనడం ఉత్తమాటేనని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావును గెలిపిస్తే కేంద్రంలో ఏర్పడబోయే సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రి అవుతారని చెప్పారు. తెలంగాణ ఓ దశలో పంజాబ్‌ను తలదన్నేలా

మిగతా 2 లో

## ఓయూ సెలవులపై దుమారం!

మే 1 నుంచి 31 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు చీఫ్ వార్డెన్ ఉత్తర్వులు

ఏటా ఇలాగే నీటి, కరెంటు సమస్యను ప్రస్తావిస్తూ సెలవులిస్తామని వెల్లడి

ఈ సారి సెలవులపై కేసీఆర్ విమర్శలు

విద్యార్థులు వెళ్లాల్సిన అవసరం లేదు నిశ్చింతగా చదువుకోండి: భట్టి



హైదరాబాద్ సిటీ/హైదరాబాద్, ఏప్రిల్ 29 : ఉస్మానియా యూనివర్సిటీ వేసవి సెలవుల వ్యవహారం రాజకీయ దుమారం రేపింది. మే 1 నుంచి 31వ తేదీ వరకు వర్సిటీకి సెలవులు ప్రకటిస్తూ చీఫ్ వార్డెన్ ఉ త్తర్వులు జారీ చేయడం వివాదానికి దారితీసింది. వర్సిటీకి గత కొన్నేళ్లుగా వేసవిలో సెలవులు ఇస్తున్నట్లుగానే.. ఈ ఏడాది కూడా సెలవులు ప్రకటిస్తున్నట్లు ఈ ఉ త్తర్వుల్లో చీఫ్ వార్డెన్

మిగతా 2 లో

## ముస్లింలే ఎక్కువగా కండోమ్‌లు వాడుతున్నారు

### ఇలా చెప్పేందుకు సిగ్గుపడడం లేదు

### మోదీ విమర్శకు అసదుద్దీన్ ఒవైసీ జవాబు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంపదను లాక్కొని 'సంతానాన్ని ఎక్కువగా కంటున్నవారికి, చొరబాటుదార్ల'కు పంపిణీ చేస్తుందంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యపై మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ

మిగతా 2 లో



## అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు

ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

ఇరుపార్టీలు ప్రజల్లో భయందోళనలను సృష్టిస్తున్నారు

ఎంపీ బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,ఏప్రిల్29 : కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన

మిగతా 2 లో

# పెరుగుతున్న ప్రీమియంలపైనే దిగులు

## జీవిత బీమా పాలసీదారుల మనోగతంపై సర్వే



న్యూఢిల్లీ, మే 9: పాలసీదారులకున్న ఆందోళనల్లో పెరుగుతున్న జీవిత బీమా ప్రీమియం మొత్తాలే ప్రధానమైనవని ఓ సర్వేలో తేలింది. జీవిత బీమా కొనుగోలు నిర్ణయాన్ని ముఖ్యంగా మూడు అంశాలు ప్రభావితం చేస్తున్నట్టు మంగళవారం విడుదలైన ఈ సర్వే నివేదిక పేర్కొన్నది. అవసరాలు, ఆర్థిక పరిమితులు, స్థోమతల ఆధారంగా జీవిత బీమాపై పాలసీదారులు ఓ నిర్ణయానికి వస్తున్నట్టు హన్సా రిసెర్చ్ తెలిపింది. దేశవ్యాప్తంగా దాదాపు 3,300 మంది జీవిత బీమా పాలసీదారుల అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను హన్సా తయారు చేసింది. కాగా, ఏ సంస్థలోనైతే బీమాను తీసుకున్నామో.. ఆ కంపెనీ సహకరించకపోవడం వల్ల కూడా పాలసీలను కొనసాగించలేకపోతున్నట్టు 22 శాతం మంది చెప్పడం గమనార్హం. ఇక ప్రతీ 10 మంది పాలసీదారుల్లో 8 మంది కనీసం 6 నెలలకోసారైనా బీమాను కొన్న తర్వాత తమ ఏజెంట్‌ను కలుసుకోవాలని కోరుకుంటున్నారు. డిజిటల్, ఆన్‌లైన్ విధానాలపై పాలసీదారుల్లో ఉన్న అవగాహన రాహిత్యం కూడా జీవిత బీమా కొనుగోళ్లలో ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. మొత్తానికి బీమా పాలసీల ప్రీమియంలు అందుబాటు ధరల్లో ఉండాలని మెజారిటీ ప్రజానీకం కోరుకుంటున్నట్టు తాజా సర్వే స్పష్టం చేసింది.

### ఐఆర్డీఏఐ నిర్ణయంపై హర్షం

జీవిత బీమా పాలసీలపై తీసుకున్న రుణాల చెల్లింపులను క్రెడిట్ కార్డుల ద్వారా చేయడాన్ని ఐఆర్డీఏఐ నిషేధించడంపట్ల బీమా కంపెనీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల పాలసీదారులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉంటారని అభిప్రాయపడ్డాయి. బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ ఇటీవల.. బీమా పాలసీలపై తీసుకున్న రుణాలకు సంబంధించి పాలసీదారులు క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తే అంగీకరించవద్దని ఆదేశించిన విషయం తెలిసిందే.

# గ్లోబల్ మార్కెట్లోకి పాకో ఎఫ్5 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పాకో.. తన ఎఫ్ సిరీస్ 'పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ం జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్, 120 హెర్ట్జ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ సపోర్ట్ ఫర్ డోల్బీ విజన్ టెక్నాలజీతో వస్తున్నది. ఈ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంటుంది. 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ విత్ సపోర్ట్ 67 వాట్ల వైర్డ్ టర్బో చార్జింగ్ అండ్ 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ తో వస్తుంది. పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.36,000 (449 డాలర్లు) పలుకుతుంది. 12 జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.41,000 (499 డాలర్లు), టాప్ ఎండ్ మోడల్ 12 జీబీ రామ్ విత్ 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ఫోన్ సుమారుగా రూ.45 వేలు (549 డాలర్లు) పలుకుతుంది. గ్లోబల్ మార్కెట్లో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఈ ఫోన్లు 429 డాలర్లు, 449 డాలర్లు, 499 డాలర్లకు లభిస్తాయి. బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, పాకో ఎఫ్5 5జీ ఫోన్ ఇప్పటికే భారత్ మార్కెట్లోకి వచ్చేసింది. 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధర రూ.29,999 పలుకుతున్నది.

### ఇవీ పాకో ఎఫ్5 ప్రో 5జీ స్పెషిఫికేషన్లు

పాకో ఎఫ్5 5జీ ఫోన్‌లో మాదిరిగానే పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌లో కూడా సిమ్, సాఫ్ట్ వేర్, డిస్ ప్లే స్పెషిఫికేషన్లు ఉంటాయి. డ్యుయల్ (సిమ్) పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 6.67-అంగుళాల డబ్ల్యూక్యూహెచ్ డీ ం (1,440ఐ3,200 పిక్సెల్స్) ఫ్లో అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో వస్తున్నది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 1400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. పాకో ఎఫ్5 5జీ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 64-మెగా పిక్సెల్ సెన్సర్, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్, 2-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ మాక్రో లెన్స్ కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా సెన్సర్ ఉంటుంది. పాకో ఎఫ్5 5జీ ఫోన్ మాదిరిగానే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి.

# 200 కోట్లతో జడ్చర్ల ప్లాంట్ విస్తరణ

## ఈటో ఎండీ పవన్ చావలి



హైదరాబాద్, మే 9: రాష్ట్రానికి చెందిన విద్యుత్ ఆటోల తయారీ సంస్థ 'ఈటో' టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. దేశీయంగా ఈ ఆటోలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఏడాది 10 వేల యూనిట్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యం గా పెట్టుకున్నది. ఇందుకోసం జడ్చర్ల వద్ద ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు పెంచడానికి రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టనున్నట్టు ఈటో మేనేజింగ్ డైరెక్టర్ పవన్ చావలి తెలిపారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 1,500 యూనిట్ల ఆటోలను విక్రయించిన సంస్థ..వీటిలో హైదరాబాద్ రోడ్లపైన 300 వరకు వాహనాలు దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం ఈ యూనిట్‌లో నెలకు 300 నుంచి 400 వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయి.

### మరో రెండు వాహనాలు

వచ్చే ఏడాదిలోగా మరో రెండు వాహనాలను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంట్లో ఏడు సీట్ల కెపాసిటీ కలిగిన ఈ-ఆటోతోపాటు మినీ బస్సు కూడా ఉన్నది. ప్రస్తుతం సంస్థ రూ.3.5 లక్షలు మొదలుకొని రూ.4 లక్షల లోపు ధర కలిగిన ఆటోలను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, మహిళా సాధికారిత లక్ష్యంగా సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన ధ్యేయంగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా మహిళలకు ఈ-ఆటోలు నడపడంపై ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. త్వరలో వీరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది హైదరాబాద్‌లో ఈ ఆటోలు నడపనున్నారు. ఇప్పటికే ఇలాంటి కార్యక్రమంగా గుజరాత్‌లో చేపట్టింది.

### తెలంగాణ ఈవీ పాలసీ భేష్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈవీ పాలసీ భేషుగ్గావున్నదని పవన్ వెల్లడించారు. ఇప్పటికే ఇక్కడ దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ యూనిట్లను నెలకొల్పుతున్నాయని, ముఖ్యంగా ప్రత్యేక క్లస్టర్‌లో వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు.

# దివాళా ప్రక్రియలో గో ఎయిర్.. స్లాట్స్‌పై టాటా.. ఇండిగో ఫోకస్!



నిధుల కొరతతో స్వచ్ఛంద దివాళా పరిష్కార ప్రక్రియ పిటిషన్ దాఖలు చేసిన ఎయిర్ లైన్స్ 'గోఫస్ట్' ఆస్తులు, లీజ్ హక్కులను సొంతం చేసుకునేందుకు టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్ లైన్స్ సంప్రదింపులు జరుపుతున్నాయి. దివాళా పరిష్కార ప్రక్రియ కోసం పిటిషన్ వేసినందున టికెట్ల విక్రయాలు నిలిపేయాలని గోఫస్ట్ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించేందుకు గో ఎయిర్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు అందుబాటులోకి రాలేదు. ఇండిగో అధికార ప్రతినిధి కూడా ఊహాగానాలపై స్పందించబోమని స్పష్టం చేశారు. గో ఎయిర్ లైన్స్ లెజర్స్‌తో టాటా గ్రూప్, ఇండిగో యాజమాన్యాలు వేర్వేరుగా సంప్రదింపులు జరుపుతున్నాయని. గోఫస్ట్ విమానయాన సంస్థకు న్యూఢిల్లీ, ముంబైతోపాటు వివిధ ఎయిర్ పోర్ట్ ఆపరేటర్ల వద్ద గల ల్యాండింగ్, పార్కింగ్ స్లాట్స్ కోసం ఈ రెండు సంస్థల ప్రతినిధులు సంప్రదిస్తున్నట్లు తెలిసింది. గో ఎయిర్ లైన్స్ లెజర్స్ తమ 36 విమానాలను తిరిగి స్వాధీనం చేయాలని డీజీసీఏ వద్ద ఫైలింగ్ చేయనున్నాయి. వివిధ విమానాశ్రయాల్లో గోఫస్ట్ స్లాట్లను సొంతం చేసుకోవడానికి టాటా ఎయిర్‌ఇండియాతోపాటు న్యూ ఎయిర్ లైన్స్ ఆకాశ ఎయిర్ కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. గోఫస్ట్ విమానయాన సంస్థ రుణాల పునర్వ్యవస్థీకరణకు యత్నం, సర్వీసుల పునరుద్ధరణ సంక్లిష్టంగా మారాయన్న అభిప్రాయాల నేపథ్యంలో టికెట్ల విక్రయాలు నిలిపేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించింది. గో ఎయిర్ విమానాల నిర్వహణకు ఆపరేటింగ్ లైసెన్స్ కొనసాగిస్తుందా.. లేదా? అన్న సంగతి రెండు వారాల్లో తేలనున్నది. గో ఎయిర్ సంస్థకు స్కై హై ఎక్స్ సీవీ లీజింగ్, ఏసీసీ ఎయిర్ క్రాఫ్ట్ లీజింగ్ ఐర్లాండ్, ఎస్ఎంబీసీ ఏవియేషన్ క్యాపిటల్ సంస్థలు ప్రధాన లీజుదారులుగా ఉన్నారు. 2005లో నుస్లీ వాడియా.. గో ఎయిర్ విమానయాన సంస్థను స్థాపించారు. తమ సంస్థ విమానాల్లో వాడుతున్న ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లు ఊహించిన దానికన్నా వేగంగా దెబ్బ తింటున్నాయని, ముందస్తుగానే మూలన పడుతున్నాయని గో ఎయిర్ తెలిపింది. 2016 నుంచి గత ఫిబ్రవరి వరకు 500కి పైగా ప్రాట్ జీటీఎఫ్ ఇంజిన్లు రీప్లేస్ చేయాల్సి ఉందన్నారు. ఇంజిన్లు అందుబాటులో లేక విమాన సర్వీసులు నిలిపేయడంతో రూ. 10,800 కోట్ల నష్టాల్లో కూరుకున్నది. విడి భాగాల సరఫరాలో అంతరాయం, నూతన వాణిజ్య జెట్ లైనర్ విమానాల కొరతతో మరోసారి గో ఎయిర్ కష్టాలు వెలుగు చూశాయి. గతేడాది కేంద్రం నుంచి ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న టాటా.. మహారాజకు పూర్వ వైభవం తేవడానికి, విమాన సర్వీసులు పెంచడానికి చర్యలు చేపడుతున్నది. ఇటీవలే ఎయిర్ బస్, బోయింగ్ సంస్థలతో 470 విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నది. బడ్జెట్ ఆపరేటర్ ఇండిగో మార్చిలో దేశీయంగా 73 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగో దాదాపు 60 శాతం వాటా కలిగి ఉంది.



# రానున్న ఎన్నికల్లో రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

## ప్రజలకు సరూర్ నగర్ కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి

సరూర్ నగర్, వార్త మిర్రర్ : చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డికి మద్దతుగా సరూర్ నగర్ డివిజన్లో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సరూర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలన్న (బాలకిషన్ ), ఆకుల అరవింద్ కుమార్, నల్లంకి ధనరాజ్ గౌడ్, మంచినీళ్లు సుదర్శన్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో సాయి కృష్ణ నగర్ క్రాంతి నగర్ వికాస్ నగర్ పంజాల అనిల్ కుమార్ కాలనీ హుడా కాలనీ సి టైప్.. కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ అపార్ట్మెంట్లలో ఉన్న ప్రజలను కలుస్తూ దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన పెద్ద పెద్ద ప్రాజెక్టులు గుజరాత్ రాష్ట్రానికి తరలించి పోయిన ఒక్క బీజేపీ నాయకులు కూడా మాట్లాడలేదని దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేస్తున్న మతతత్వ బిజెపి నాయకులను చిత్తుగా ఓడించాలని రంజిత్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కేంద్రబలగాలతో కవాతు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 29 : త్వరలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా, ఏసీబీ కెపివి రాజు కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో సోమవారం నాడు ఖానాపురం, కె.వి తండా, బృందావన కాలనీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపి రాజు ఇబ్రహీంపట్న సి ఐ సత్యనారాయణ ఎస్సైలు మారయ్య, మైబెల్లి, కృష్ణారెడ్డి ఏఎస్ఐ లు రత్నయ్య, జలేందర్, పోలీసు సిబ్బంది మరియు సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



# ఎస్‌సీఆర్‌కి 465 కోట్ల ఆదాయం

హైదరాబాద్ , మే 9 : దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) అంచనాలకుమించి రాణిస్తున్నది. గత నెలలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.465.38 కోట్ల ఆదాయం సమకూరినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఒక నెలలో ఇంతటి స్థాయిలో ఆదాయం రావడం ఇదే తొలిసారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఏప్రిల్ 2023లో 2.19 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేను వినియోగించుకున్నారు. క్రితం ఏడాది ఇదే నెలలో 1.72 కోట్ల మంది ప్రయాణికులతో పోలిస్తే 27.10 శాతం అధికమని పేర్కొంది. రోజు నడిచే రైళ్లతోపాటు 65 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టడం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్టు తెలిపారు. అలాగే 11.298 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసింది. తద్వారా రూ.1,106 కోట్ల ఆదాయం ఆర్జించింది.

# భారత్‌లో బెస్ట్ సెల్లింగ్ కారు మారుతి వ్యాగన్-ఆర్..!



కరోనాకు ముందుతో పోలిస్తే.. తర్వాతీ కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధ్యమైనంత మేరకు స్పేసియస్‌గా, ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలుగా ఉండే ఎస్‌యూవీ కార్ల కొనుగోళ్లకు మొగ్గుతున్నారు. గతేడాది 2022లో అమెరికన్లు ఫోర్డ్ ఎఫ్ సిరీస్ ఎస్ యూవీ కార్లపై మోజు పెంచుకున్నా.. తర్వాత ఇండియాలో బెస్ట్ సెల్లింగ్ కారుగా మన మారుతి వ్యాగన్-ఆర్ నిలిచింది. భారత్ మొదలు అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్, చైనా, జర్మనీ దేశాల్లో అత్యధికంగా అమ్ముడైన కార్ల వివరాలు తెలుసుకుందామా.. !

### ఫోర్డ్ 'సీ' సిరీస్ కార్లపైనే అమెరికన్ల మోజు

అగ్రరాజ్యం అమెరికాలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్.. ఎఫ్ సిరీస్ కార్లపై అమెరికన్లు మనస్సు పారేసుకున్నారు. 2022లో అత్యధికంగా ఫోర్డ్ 'ఎఫ్' సిరీస్ కార్లు సొంతం చేసుకున్నారు. 2021తో పోలిస్తే గతేడాది (2022)లో 9,08,921 కార్లు అమ్ముడయ్యాయి. 2021లో 8,94,757 కార్లు సేల్ అయ్యాయి. 2022లో ఎస్‌యూవీ కార్లు 8,61,256 అమ్ముడు పోయాయి.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలిపించి కెసిఆర్ కు కానుక ఇవ్వాలి

## బిఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చిన

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 29 చౌటుప్పల్ మండల/ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం హాజరై నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ గారు చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు వివరించి నేడు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు మహిళలకు యువకులకు వృద్ధులకు ఉచిత కళ్ళేబొల్లి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత చేతులెత్తేసిన వైనాన్ని ప్రజలకు వివరించి ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావింత పనిచేయాలన్నారు కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అవుతారని ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల



పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,కొత్త పర్వతాలు, యాదవ్ మున్సిపాలిటీ మండల ప్రధాన కార్యదర్శిలు గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి,అల్మాస్పేట కృష్ణ, ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,యాట యోగానందం, మాజీ సర్పంచులు ఎలువర్తి యాదగిరి,మల్లేశం గౌడ్, సుర్కంటి రామిరెడ్డి,గంగాదేవి రమేష్, బాబు,శిగ మహేష్, దోర్నాలనరేష్, శివ, చేవగోని మహేష్ గౌడ్,ఆకాష్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి బుర నర్సయ్య గౌడ్ ను గెలిపించుకుంధాం ఎస్సీ వర్గికరణ సాదించుకుందాం

## ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి

## బోయ లింగస్వామి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 29మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఏస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవాడం కోసం మాదిగలకు అండ నిలుస్తున్న భారతీయజనత పార్టీకి మాదిగలంతా మద్దతుగా నిలబడి బీజేపీ . కి ఓటు వేసి బుర నర్సయ్య గౌడ్ ను భువనగిరి ఎంపీ గా గేలిపించుకోవాలని.ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పిలుపునిచ్చారు. 70 ఏళ్ళ స్వతంత్ర భారతంలో మాదిగలకు అన్ని రంగలలో తీవ్రమైన అన్యాయం జరిగిందనిఅన్నారు.అనేక కమీషన్ల నివేదికలు ఇచ్చినప్పటికీ ఈ దేశాన్ని ఏక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దకపోగా కమీషన్లు ఇచ్చినా రిపోర్టులను కోల్డ్ స్టోరేజ్ లో పేట్టి మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని అవేదన వ్యక్తిం చేస్తున్నాము.ప్రస్తుతం ఈ రాష్ట్ర న్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.మాదిగ ల పై సవతి తల్లి ప్రేమను చూపిస్తూ మాదిగలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. దీనికి సాక్షమే ఎంపీ సీట్లలో ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించకపోవాటమే.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయానికి యావత్తు తెలంగాణ మాదిగల ప్రజల హృదయలను గాయపరిచారని అన్నారు.యాదాద్రి భువనగిరి పార్లమెంటు లో కాంగ్రెస్ పార్టీ ని ఓడించి బుద్ధి చెప్పాలన్నారు.అవకాశన్ని మాదిగ సమాజం వదుకోవద్దని తెలిపారు ..భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా నాయకత్వం లో భారతీయ జనతాపార్టీ కి మాదిగలు అండగా నిలబడాలని ఈ ఏన్నికల్లో మాదిగలు బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గేలిపించుకోవాలని అన్నారు. మాదిగ జాతి చిరకాల అకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ ను సాదించుకుందామని పిలుపునిచ్చారు.

# జగిత్యాల రొహింగ్య లకు అడ్డా

## -కాంగ్రెస్ జీవన్ రెడ్డి ముస్లింల పక్షపతి

## - టోపీ పెట్టుడు హిందువులను తొక్కుడే ఆయన తీరు

## -ఫ్యాక్టరీలు పెడతాం గల్ఫ్ బాధితులకు ఉపాధి కల్పిస్తాం

## మైతాపూర్ కార్నర్ మీటింగ్ తాజా మాజీ ఎంపీ అరవింద సంచలన వ్యాఖ్యలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 29రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయగా మాజీ తాజా ఎంపీ అరవింద్ హాజరయ్యారుఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతు జగిత్యాల కు జీవన్ రెడ్డి ఏం చేయలేదు అని తన రాజకీయ సుదీర్ఘ కాలంలో నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల, బస్టాండ్ వంటి సమస్యలు పరిష్కరించలేకపోయారని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు జగిత్యాల రోహింగ్యలకు అడ్డ జగిత్యాల జిల్లా కేంద్రాన్ని రోహిఅంగ్యాలకి అడ్డాగా మార్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ముస్లింలకు వంత పాడుతున్నాడని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యూనిపామ్ సివిల్ కోడ్, తదితర బిల్లులకు మద్దతు పలక లేదని జగిత్యాల జిల్లా కేంద్రాన్ని పి ఎఫ్ ఐ లాంటి నిషేధిత సంస్థలకు అడ్డా కావడానికి ఇలాంటి నాయకులే కారణమని ఆయన హెద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎవరైనా ఉంటే ఆయన జీవిత కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు , ఎన్నికలు ఉన్నంతకాలం హిందువులకు దగ్గరగా ఉన్నట్లు, నటిస్తూ ఎన్నికలు కాగానే రోహింగ్యాలకు ముస్లింలకు అనుకూలంగా మాట్లాడుతాడని హిందువులకు దేశ సభ్యత్వం అవసరం లేదు కానీ ముస్లింలకు అవసరం ఉందని ఆయన వాక్యాలు హిందూ వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తున్నాడని అన్నారు. జగిత్యాల జిల్లాలో మేము భోగ శ్రావణి ని నాయకురాలును చేశామని 70 సంవత్సరాల పైగా ఉన్న నేను నిలబడాలి రాజకీయం చేయాలనే విధానంతో కనీసం కుటుంబ సభ్యులను కూడా120 లేకపోవడం ఆయన నియంతృత్వ పోకడలకు నిదర్శనమని అన్నారు.మోడీ ప్రభుత్వం ఉచితంగా పేద ప్రజలందరికీ బియ్యాన్ని ఇస్తుందని మహిళలకు సబ్సిడీ రుణాల ద్వారా అభివృద్ధి చెందే సౌలభ్యన్ని కల్పించడం జరిగింది అని లక్షలాది మంది నిరుపేదలకు ఇల్లు కట్టించామని గత బిఆర్ఎస్కాంగ్రెస్ ప్రభుత్వాలు మోడీ గృహ నిర్మాణలకు ఆమోదం తెలిపక పోవడం సరికాదని అన్నారు. ప్యాక్టరీలు పెడతాం గల్ఫ్ వలసలు నివారిస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి మేలు చేయలేదని రైతులను అనగా తొక్కిందని ఇచ్చిన మాట మేరకు పసుపు బోర్డు తీసుకొచ్చి పసుపు పంట ధర అత్యధిక స్థాయికి తీసుకొచ్చామని వ్యవసాయ సంబంధిత ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని పసుపు, సుగంధ ద్రవ్యాలు, చెరుకు, బియ్యం, తదితర ఉత్పత్తి రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు చేసి గల్ఫ్ వలసలను నివారిస్తామని, చక్కర ఫ్యాక్టరీలు త్వరలోనే తెరుస్తామని కమిటీలు వేసి చెప్పే ఈ పెద్ద మనిషి వాటి విలువ లెక్క ఒకటి నిబద్ధతతో పారదర్శకతతో తెలిపితే 120 రోజుల్లో చెక్కర పరిశ్రమలను ప్రారంభిస్తామని ఈ సవాలు స్వీకరించి మాకు అప్పగించాలని అన్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ లోకి వస్తాడట? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిలోకి తొంగి చూస్తున్నారని ఆయన చేరే అవకాశం ఉందని అలా పార్టీ వాల్లె అంటున్నారని ఎలాగో ఎంపీలు గెలిచే సత్తా పార్టీకి లేకపోవడం తో రిజల్టు రాగానే ఆయన చేరిక ఉంటుందని ఫలితాలు అంతర్గత కలహాలతోఆయనను వెళ్ల గొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ వాళ్లే మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల తిరుపతి, మండల అధ్యక్షులు అన్నవేణి వేణు,ఎంపీటీసీ రాజనాల మధు, పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి పాల్గొన్నారు.

# వైశ్యులకు గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 29.కోరుట్ల పట్టణంలో ఆదివారం రోజు వాసవీ కళ్యాణ భవనంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మోటూరి రాజేంద్రప్రసాద్ మరియు వారి కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మరియూ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణ రావు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి బుడికే శ్రీకాంత్, కోశాధికారి నీలి సంతోష్ లను రెండు సంవత్సరాల కాలపరిమితికి గాను ప్రమాణ స్వీకారం చెపించారు. ఈ సందర్భముగా అధ్యక్షుడు మోటూరి రాజు మాట్లాడుతూ పట్టణ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి, ఆర్యవైశ్యుల అభివృద్ధికి మరియు మన వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్థానని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతు వైశ్యులంటే చాలా గౌరవమని, ఎలాంటి సంఘ సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వస్తే పరిస్కరిస్తానని అన్నారు. జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతు గత ప్రభుత్వం వైశ్యుల పట్ల చిన్న చూపు చూసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముడు మాసాల్లో వైశ్యుల అభివృద్ధి కోరకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసారని గుర్తు చేసారు. అనంతర%శీ% నూతన అధ్యక్షులు



మోటూరి రాజు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పట్టణ ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు నీలి కాశినాథ్, అల్లాడి ప్రవీణ్, మంచాల జగన్, కోటగిరి ప్రసాద్, కొత్త సుధీర్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు, దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్ మరియు రాయికల్, మండలాల వైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 29భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 27వ బూత్ లింగోజిగూడెం లో యాదాద్రి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం కొరకు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఎన్నికల ప్రచారానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్ పాల్గొని ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ మూడోసారి మోడీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ కి ఆకర్షితులై జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్ ఆధ్వర్యంలో బోసి రాజు, యువకులు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, మండల కార్యదర్శులు కడారి ఐలయ్య, మండల కోశాధికారి ఊదరి రంగయ్య, 27వ బూత్ ఇటుకల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, తూర్పునూరు నరసింహ, బొడ్డు మల్లేష్, బోడ యాదయ్య,



ఉదరి లింగస్వామి, పిల్ల బలరాములు, పిల్ల శంకరయ్య, ఉదరి అంజయ్య, పోలేపల్లి భాస్కర్, బాతరాజు లింగస్వామి, గణేష్, ఉదరి అంజయ్య, ఎర్ర కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు మొగలయ్య



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 29బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గట్టు మొగలయ్య అన్నారు. ఢిల్లీలో మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మన పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో వస్తాయి బీసీ, పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతుంది కేంద్రం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర ఖర్చులకు వినియోగిస్తూ వాటి వివరాలను ప్రజలకు తెలపడం లేదు బిజెపి ప్రభుత్వం జన్ దన్ బ్యాంక్ అకౌంట్లు, జీవనజ్యోతి, ఉజాల, రైల్వేలు, రేషన్ సరఫరా, వ్యవసాయం, మహిళ శిశు సంక్షేమం, జాతీయ రహదారులు ,ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వివిధ పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తూ ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది.బిజెపికి ఓటు వేద్దాం అధికారం చేపడదాం..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 29చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రెండో(02) వార్డు తాళ్ళసింగారంలో ఉండేటువంటి మందారి నాగేష్ ముఖ్య మంత్రివర్యులు సహాయ నిధి కింద 60,వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బొబ్బిల్ల మురళీ,ఆవుల యేసు,ఉదరి యాదయ్య, ఎండీ యేజాస్ పాల్గొన్నారు



# కాలేజీ వారి నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని యశశ్రీ - హర్షితలను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసాహెబ్ నగర్ బ్యాంక్ కాలనీ నివాసి పద్మావతి కన్వెన్షన్ హాల్లో కామేజీ నరసింహ- లక్ష్మి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సంఘం వనస్థలిపురం అధ్యక్షులు గడల రాజు, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, నాయి బ్రాహ్మణ నాయకులు అక్కనపల్లి వీరయ్య, నరసింహ, పరద్దాములు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు



# అంతిమ సంస్కారాలకు ఐ సి డి ఎస్ నుండి ఇరవై వేలు అందజేసిన సిడిపిఓ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 29.పట్టణంలోని అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న చేన్న కళ్యాణి గత కొద్ది రోజులు అనారోగ్య సమస్యతో బాధపడుతూనా కళ్యాణి వైద్యం అందిస్తూ ఆదివారం రాత్రి మరణించడంతో సోమవారం సిడిపిఓ సందర్శించి అంతిమ సంస్కారంలకు ఐసిడిఎస్ 20,000 ఆర్థిక సహాయం, అందజేశారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజార్ ప్రేమలత అంగన్వాడీ యూనియన్ ప్రెసిడెంట్ సాయిశ్వరి, ప్రాజెక్ట్ సూపెర్వైజార్స్ తదితరులు పాల్గొన్నారు



# బిజెపి అభ్యర్ధిని గెలిపించాలి

మందమర్రి ఏప్రిల్29: వార్త మిర్రర్ ప్రతినిధి మే నెలలోజరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి అయ్యేలా ప్రజలందరూ బిజెపి కి పట్టం కట్టాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు రాంటెంకి దుర్గరాజు కోరారు. బిజెపి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని బురదగూడెం, శాంతినగర్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ కమలం గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు దుర్గం సందీప్ కుమార్, మహిళా నాయకురాలు రమ్య, మయూరి, నాయకులు లక్ష్మణ్, రాంటెంకి ప్రకాష్, బండారి అశోక్ లు పాల్గొన్నారు.



## నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మైనింగ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్

మందమర్రి ఏప్రిల్ 29బీ వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్, బెల్లంపల్లి వాస్తవ్యుడు తాటిపాముల నాగయ్య ఇటీవల మృతిచెందగా, సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆయన నివాసంలో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మైనింగ్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవతి అనిల్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగయ్య చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి జీవన్ కుమార్, ఓడ్నాల శ్రీనివాస్, సోత్కు సుదర్శన్, కొండగొర్ల వేదప్రకాష్, గోపతి రాజయ్య, దీకొండ రాజలింగు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత



మందమర్రి ఏప్రిల్ 29: వార్త మిర్రర్ ఈపెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి మురుగన్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఆయనకి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మురుగన్ లు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా వెంకటేష్ నేత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెన్నూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి, అప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం జరిగిన పరిణామాల్లో ఆయన బిఆర్ఎస్ లో చేరి, పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించారు. బిఆర్ఎస్ లోనే కొనసాగిన వెంకటేష్ నేత ఇటీవల తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బోర్లకుంట వెంకటేష్ నేత బరిలో ఉంటారనే ప్రచారం నియోజకవర్గంలో జోరుగా సాగింది. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ కు పెద్దపల్లి స్థానం కేటాయించింది. అప్పటినుండి అసంతృప్తి తో ఉన్న వెంకటేష్ నేత బిజెపిలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మురుగన్ ల ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.ప్రస్తుత ఎంపి బిజెపిలో చేరడంతో పెద్దపల్లిలో బిజెపి కి బలం చెకురినట్లయిందని పలువురు భావిస్తున్నారు.



## మిర్యాలగూడ లోని పోలింగ్ స్టేషన్లో కల్పించవలసిన మౌలిక సదుపాయాలను పరిశీలించినలి మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 29:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ స్టేషన్లను సోమవారం మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ మౌలిక సదుపాయాల కల్పించేందుకు పరిశీలించారు. పట్టణంలోని మండల పరిషత్ఆవరణలోని నాలుగు పోలింగ్ స్టేషన్లను, గాంధీ పార్కు ప్రాథమికొన్నత పాఠశాల తదితర స్టేషన్లచూసి కొన్నింటిలో విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ లేవని గమనించామని వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ నెల 24నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులుండటంతో వాటిని హ్యాండ్ ఓవర్ చేసుకున్నామని ఆయన అన్నారు. ఎన్నికలకు రెండు రోజులు అన్ని సౌకర్యాలు పూర్తి చేస్తామని తెలిపారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్లు శంకర్, భరద్వాజ్, జెఏలు పోషయ్యలున్నారు.



## పెద్దపల్లి ఎంపీగా బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించండి

మందమర్రి ఏప్రిల్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని దుకాణ సముదాయాలు, పట్టణంలోని పలు కాలనీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జె రవీందర్, మేడిపల్లి సంపత్, మద్ది శంకర్, మేడిపల్లి మల్లేష్, మొగరం శ్రీనివాస్, కనకం రవీందర్, లక్ష్మణ్, రాంచందర్, సీపెల్లి సాగర్, తొగరి లింగమూర్తి లు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భవించింది టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల



మిర్యాలగూడ, ఏప్రిల్ :-29 (వార్త మిర్రర్) తెలంగాణలో ప్రత్యమ్నయ రాజకీయాల కోసం తెలంగాణ జన సమితి 29 ఏప్రిల్ 20 18 న ఆవిర్భవించినది అని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ గత ఆరు సంవత్సరముల నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాలలో ఉద్యమం చేయడం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని ఆశించాము కానీ జరగలేదు. నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమిస్తూ, రైతుల సమస్యలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించుట, ధరణిలోని లోపాలను సవరించుటకు, ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం జరిగింది, కృష్ణ జలాల పరిరక్షణకు జిల్లాలో యాత్ర చేయడం జరిగింది. కాలేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై, నిరంతరం ఉద్యమం చేసి, చివరగా ప్రభుత్వ నిరంకుశ విధానాలకు అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించి శాసనసభ ఎన్నికలలో బీ ఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం జరిగింది. రాష్ట్ర పునర్విభజన బిల్లు 2014 ఆనాటి కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి హామీలను ఇచ్చింది. రాష్ట్ర స్థాయి సంస్థలను, ఆస్తులను విభజించడానికి, ఉద్యోగుల పంపిణీ, నది జలాల న్యాయమైన వాటా, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ తదితర హామీలను తెలంగాణకు ఇచ్చినది కానీ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పై హామీలను అమలు చేయుటకు పూనుకోకపోగా ప్రతి సందర్భములో తెలంగాణ ఏర్పాటుపై విద్వేషాన్ని వెళ్ళ కక్కుతున్నాడు మన విద్వేషపు విశ్వ గురువు ప్రధాని నరేంద్ర మోడీ. ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి గద్దె దించాలని ప్రజలను కోరుతున్నాం. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల కోసం తెలంగాణ జన సమితి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్, జిల్లా నాయకులు కట్ల జగనాదం, కర్నే కంటి కిరణ్, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్, పగిలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి

**-ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు**

**-ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ**

**-చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్-**



మందమర్రి ఏప్రిల్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందుతారని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లాలోని చెన్నూరు మండలంలోని దుగ్నెపల్లి, సుందరశాల, నర్సక్క పేట, ముత్కరావు పల్లె,పొక్కుర్, కొమ్మెర తదితర గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరశాల గ్రామంలో పలువురు బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాకా వెంకటస్వామి కుటుంబం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఎంపీలందరినీ ఏక తాటి పైకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను సోనియాగాంధీకి వివరించానని తెలిపారు. తనకు మంత్రి పదవి తీసుకోవాలని కోరినప్పటికీ, ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం కాదన్నానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేసిందన్నారు. కౌలు రైతులకు రైతులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం త్వరలోనే అందిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ బాధితులను ఆదుకుంటామని, కరకట్టల నిర్మాణం, సమస్య పరిష్కారం కొరకు ఇదివరకే ఇంజనీర్లను సంప్రదించామని, త్వరలోనే సమస్య పరిష్కారం స్తామని మారో మారు స్పష్టం చేశారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాహుల్ గాంధీ మహిళలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తే కనీసం మద్దతు ధరకు హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం, తన ఎన్నికల మేనిఫెస్టో ఈ అంశం ప్రస్తావన పెట్టలేదంటే రైతులపై వారి కున్న చిత్తశుద్ధి అవగతం అవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల కొరకు ప్రత్యేకంగా జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్, ఆసుపత్రి నిర్మిస్తాం

**జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి - లక్ష్మణ్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 29రాయికల్ మండలం అల్లీపూర్ అయోధ్య గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి - లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100% నెరవేర్చగల పార్టీ కాంగ్రెస్ పార్టీని ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయల కూలీ పెంచి ఎండాకాలంలో అదనంగా 50 రూపాయలు ఇచ్చేందుకు మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని అన్నారుఇప్పటి వరకే ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రభుత్వము ఏర్పడిన మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలుపరిచి మహిళా సంక్షేమంకే పెద్ద పీట వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రత్యేకంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం అలాగే ఐదు లక్షల రుణ సదుపాయం కల్పించడంలో జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు ఉండే విధంగా చేస్తారని దానికి మాది గ్యారెంటీ అని అన్నారుబీడీ కార్మికుల కొరకు ప్రత్యేకంగా జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్ అలాగే ఆసుపత్రిని నిర్మిస్తానని జగిత్యాల జిల్లా కేంద్రంలో పాస్ పోర్ట్ ఆఫీస్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపుతానని అన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని రాబోవు రోజుల్లో కచ్చితంగా హామీలను నెరవేర్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చేతి గుర్తుపై ఓటు వేసి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో మీరు గెలిపిస్తారని ఆశిస్తున్నామన్నారు.

## రుమల శ్రీవారి సేవలో తరిస్తున్న సింగరేణియులు



మందమర్రి ఏప్రిల్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో విధులు నిర్వహిస్తునే పలువురు ఉద్యోగులు అవకాశం లభించినప్పుడల్లా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సేవలో తరిస్తూ,తమ భక్తి ప్రపత్తులను చాటుతున్నారు. ఇటీవల తిరుమల శ్రీవారి సేవలో పలువురు సింగరేణి ఉద్యోగులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగరేణిలో ఏరియా జిఎం పిఏ గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ కుమార్, పోలు గీత సంపత్, దొమ్మేటి వందన విజయ్ టీం లీడర్ల సారథ్యంలో 2018 నుండి శ్రీవారి సేవలో తరిస్తూ, తోటి ఉద్యోగుల సైతం శ్రీవారి సేవలో తరించేల చేస్తున్నారు. తిరుమలలో సేవా కార్యక్రమాలలో భాగంగా దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సహాయాన్ని అందిస్తూ, సేవా గుణాన్ని, భక్తి ప్రపత్తులను చాటుతున్నారు.శ్రీవారి సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో డిప్యూటీ సూపరింటెండెంట్ అడిచర్ల పద్మ ప్రకాష్, అడిషనల్ సూపరింటెండెంట్ సత్యప్రసాద్, వెల్ది ప్రభాకర్, దూడల శ్రీనివాస్, సీనియర్ స్టాఫ్ నర్స్ శివ పార్వతమ్మ, ఉదారి చంద్రమోహన్ గౌడ్, గోలి కుమార్, నరేష్, మిట్టపల్లి శ్రీనివాస్, మోరే పద్మ, శంకరయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు





మందమర్రి ఏప్రిల్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాకారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భగా జిల్లా నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధు,సీనియర్ కొరియోగ్రాఫర్ ఉప్పులేటి నరేష్ లు మాట్లాడుతూ ఆధునిక బ్యాలెట్ సృష్టి కర్త జీన్ జార్జ్ నొవెర్రే జన్మదినం సందర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా కళాకారులు జరుపుకుంటున్నారని అన్నారు. కళాకారులు తమ వంతు బాధ్యతగా సమాజాన్ని మేల్కొలిపే విధంగా కళలను ప్రదర్శించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ కొరియోగ్రాఫర్ లు రామగిరి అర్జున్,అడ్డూరి లక్ష్మణ్,రిథం సది,పందిన మనోహర్,రమేష్, అశ్విని,ఉడుత సాగర్,ప్రేమ్, స్టాలిన్ ,తిరుపతి ,విజయ్, దినేష్,శ్రీధర్,సాయి,ప్రశాంత్, కళ్యాణ్, రాజు పాల్గొన్నారు.



## రఘునాథపురం గ్రామశాఖ

## NSUI అధ్యక్షుడు గా గడ్డమీది రాజు నియామకం

రాజాపేట పార్టి ఆఫీసు లో గ్రామ శాఖ అధ్యక్షులు నియామక పత్రాలకై కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజపేట మండలపార్టీ అధ్యక్షుడు నేమిల మహేందర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ అన్న గారు ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద నిఖిల్ జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ నాయక్ రాజపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రఘునాథపురం గ్రామశాఖ అధ్యక్షుడు గా గడ్డమీది రాజు కి నియమకపత్రం అందించినరు



## కాంగ్రెస్ పార్టీకి విధేయులమే

## అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాం

### మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్

మిర్యాలగూడ, ఏప్రిల్:-29 (వార్త మిర్రర్) మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి చెందిన వారమని, పార్టీకి విధేయులమని కానీ అనువార్య పరిస్థితుల వల్ల బి ఆర్ఎస్ పార్టీలో చేరామని సోమవారం వాసవి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో జానారెడ్డి కుటుంబంతో సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికలలో జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి పోటీ చేస్తున్నందున తామద్ద ఆయన గెలుపుకు కృషి చేయాలని, మిర్యాలగూడ పట్టణంలో భారీ మెజార్టీ తీసుకురావాలని భావించి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో పార్టీలో చేరేమని, ఆ తర్వాత మా చేరికను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ వ్యతిరేకించడంతో మా చేరికను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్టు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన విడుదల చేశారని అన్నారు. కానీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ లతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్న కలిసి పని చేస్తామని అన్నారు .ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బేపల్లి కాశయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, పి ఎస్ ఎస్ చైర్మన్ బంటు శ్రీనివాసు, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు ఖాదర్ ,గోవిందరెడ్డి ,సైదిరెడ్డి, అమృతం సత్యం, చీదెల శ్రీనివాసు, రమేష్, పత్తిపాటి నవాబ్, కరీం, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## కూరేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యం లో చిన్నారులకు చిత్రలేఖనం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామం లోని గుండ్రాంపల్లి గ్రంధాలయం లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం నాలుగవ రోజు న తెలంగాణ పాఠ్య పుస్తక ప్రముఖ చిత్రకారుడు కూరేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యం లో చిన్నారులకు చిత్రలేఖనం లో మెళుకువలు ,చిత్రాలు లైనింగ్ తీసుకునే విధానం ,రంగులు వేసే విధానం నేర్పించడం జరిగింది.అదేవిదంగా విద్యార్థులకు చిత్రలేఖనం కు సంబందించిన సామగ్రి అందచేశారు.. అనంతరం కూరేళ్ళ శ్రీనివాస్ గారికి రవి గారికి శాలువా మరియు పుస్తకం తో ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది . ఇంకా ఈ కార్యక్రమం లో కథ రచయిత కె .రవి గ్రంధాలయ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ , కమిటీ సభ్యులు ఎల్లంకి లక్ష్మణాచారి,గరిశే అంజయ్య గ్రంధ పాఠకులు గోపాగాని శ్రీనివాస్ ,గ్రామస్తులు గరిశే చిట్టి బాబు ,శేష గిరి, బూరుగు గోపి కృష్ణ, బి. కీర్తి తదితరులు పాల్గొన్నారు




## వాసుపల్లి కి మద్దతుగా "శ్రీ విజయ దుర్గ ఆటో స్టాండ్"

విశాఖపట్నం వార్త మిర్రర్ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మద్దతుగా శ్రీ విజయ దుర్గ ఆటో స్టాండ్ వైఎస్ఆర్సిపి లో చేరారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 32వ వార్డు వైసిపి నాయకులు బోని దేవ, వర్కింగ్ ప్రెసిడెంట్ సురపతి అప్పన్న ఆధ్వర్యంలో సుమారు వందమంది ఆటో కార్మికులకు వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అధ్యక్షుడు వై వెంకట్, డి రాజా, వెంకటేష్, నాయుడు, అనిల్ ప్రసాద్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గడపగడపకు బిజెపి కార్యక్రమాలు తీసుకెళ్లాలి

దేవరకొండ ఏప్రిల్ 29 వార్త మిర్రర్ భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం బూత్ అధ్యక్షులు కోఆర్డినేటర్ బిఎల్ఏ టు ల సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాసరెడ్డి విచ్చేసినారు బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి ఒక్కరూ గడపగడపకు బిజెపి కార్యక్రమంలో కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని నరేంద్ర మోడీ పథకాలను వివరిస్తూ నరేంద్ర మోడీ విచ్చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు పై ఓటు వేయాలని ప్రజలను కోరాలని బూత్ అధ్యక్షులకు కోఆర్డినేటర్లకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు కార్యదర్శి , జిల్లా ఉపాధ్యక్షులు వనం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాస్కుల సుధాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ నాయక్, గిరిజన మోర్చారాష్ట్ర మీడియా కన్వీనర్ వినోద్ రాథోడ్,ఓ బి సి మోర్చా నేతల వెంకటేష్, మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరసింహారావు, సర్పంచ్ బొడ్డు శీను కౌన్సిలర్ లక్ష్మి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు బూత్ అధ్యక్షులు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు




# శంకర్పల్లిలో జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం

శంకర్పల్లి: ఏప్రిల్ 29: (వార్త మిర్రర్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శంకర్పల్లి మండల మరియు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం పట్టణ పరిధిలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించారు. గడ్డం రంజిత్ రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డికి ఓటు వేయాలన్నారు. రంజిత్ రెడ్డికి ఓటు వేసి చేవెళ్ల అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని కోరారు. హస్తం పేదల నేస్తం అని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్, కౌన్సిలర్లు, నాయకులు యాదయ్య గౌడ్, భాస్కర్ రెడ్డి, సమ్మిరెడ్డి ఉన్నారు.




# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన యువత

కొండమల్లేపల్లి ఏప్రిల్ 29 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామం నుండి సుమారు 30 మంది యువకులు దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచనల మేరకు టిపీసిసి మెంబర్, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూధిపాల వేణు ధర్ రెడ్డి సమక్షంలో బీజేపీ%ఽ% బీఆర్ఎస్%ఽ% బీఎస్పీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించి వేణుధర్ రెడ్డి.ఈ సందర్భంగా డాక్టర్ వేణు దర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ కమిటీ%ఽ% గౌరవ ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బలపరిచిన నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, దేశంలో నే నల్గొండ పార్లమెంట్ అగ్రస్థానంలో మెజార్టీ వచ్చేలా యువత పని చేయాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది అని అన్నారు.ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ కూడా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ కి ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేసికాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు,అని గుర్తు చేశారుయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి కూడా కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.... ఎంపీ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి కి ఓటు వేసి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు... రానున్న రోజుల్లో యువతకు మంచి అవకాశాలు ఉంటాయన్నారు...ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దేవరకొండ అసెంబ్లీ సెక్రెటరీ యేకుల అంబేద్కర్, కొండ మల్లేపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ, చింతకుంట్ల మాజి సర్పంచ్ పంది రుద్రమశ్రీను,మాజి వార్డు సభ్యులు శవ్వ మధార్,కొప్పోల్ శివ, యేకుల వినోద్, యేకుల పందు,శవ్వ సాయి,కొప్పొల్ కార్తీక్,బియ్యం అనిల్, శ్రీరాముల నవీన్, ఆడేపు రాకేష్, శవ్వ రాంబాబు,జెట్టమోని వెంకటేష్,టేకులపల్లి సైదులు, కొప్పోలు అరుణ్,సక్కని అంజి, ఎదుళ్ల గణేష్, టేకులపల్లి సైదులు, గడ్డం సైదులు, పంది అనిల్, పంది జై సింహా, ఐతరాజు శివ,కావటి అంజి,భర్ల చెన్నయ్య, దాసరి చెన్నాయ, నాంపల్లి వెంకటయ్య, ఎద్దుల్లా పెద్ద అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపులు

దేవరకొండ ఏప్రిల్ 29 వార్త మిర్రర్ :దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతున్నది అని దేవరకొండ అధ్యక్షులు ఎన్విటి అన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1 తేదీ నుండి ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం కానున్నయి అని,ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అని ఆయన అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థి విద్యార్థినీలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లడం గెలుపొందడం ఎన్నో విజయాలు సాధించినారనీ అని,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సర్టిఫికెట్ రిజర్వేషన్ ఉంటుందని వారు తెలిపారు.. ఈ వేసవికాలంలో విద్యార్థులకు మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు డాన్స్ మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు.పాలిటెక్నిక్ కోచింగ్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ వారి సౌజన్యంతో కోచింగ్ ఇవ్వబడును. వివరాలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం లో సంప్రదించాలని తెలిపారు. ఫోన్ నెంబర్స్ అధ్యక్షుడు ఎన్ వి టీ9440433985, రాజ్ కుమార్ రెడ్డి 9908143543, డాన్స్ మాస్టర్ జగన్ నెంబర్ 9603166426, కరాటే మాస్టర్ శ్రీను నెంబర్ 6303616387. ఈ నెంబర్లను సంప్రదించాలనీ కోరారు.




# ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలి

### సిఎల్పి మాజీ నేత జానారెడ్డి

### కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యం :జూలకంటీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 29:-( వార్త మిర్రర్) నియంతృత్వ, హామీలు అమలు చేయని, అబద్ధాల మోడీని గద్దె దించాలని పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి అధికారంలోకి తీసుకు రావాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో సిపిఎం నల్గొండ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు అనే ఆయుధాన్ని సంధించాలని కోరారు. రాష్ట్రంలో పాలనకు వచ్చి వంద రోజులు దాటక ముందే ప్రభుత్వం విఫలమయిందని కెసిఆర్, హరీష్ రావు తదితరులు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని పది సంవత్సరాలలో ఇచ్చిన హామీలు మీరు అమలు చేశారా అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయని బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లుదక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకు అనుబంధం, ఆత్మీయత మరువలేనిదని, ఇండియా కూటమిలో భాగంగా రఘువీర్రెడ్డి పోటీ చేయడం హర్షనీయమన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీయోధులు రావినారాయణరెడ్డి మెజారిటీ దేశ చరిత్రలో నిలిచిపోయిందని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్రపునరావృతమయ్యేందుకు కామ్రేడ్లు తమతో కలిసి కదం తొక్కాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోటీచేసిన ప్రతీసారి తాను కూడా కమ్యూనిస్టులకు సహకరించి 1981లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు 20సీట్లు కైవసంచేసుకోవడం జరిగిందన్నారు. జూలకంటి రంగారెడ్డిమాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై పోరాటాలు చేస్తున్నామని, అందులో భాగంగానే తెలంగాణాలో 16 స్థానాల్లో కాంగ్రెస్కు బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. దేశ సంపాదన కొల్లగొట్టి బడా బాబులకు అప్పజెప్పి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పదేళ్ల కాలంలో దేశం అప్పుల పాలయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, ఓటమి భయం పట్టుకుందని అందుకే మత విద్వేషాలు సృష్టించేలా ప్రచారం చేస్తున్నారన్నారు. దేశానికి పట్టిన మోడీ గ్రహణాన్ని వదిలించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలకు రక్షణ ఉండాలంటే %శ్రీ%లౌకిక శక్తులను పార్లమెంటుకు పంపించాలన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజల్లో చైతన్య తీసుకురావాలని కోరారు. రఘువీర్రెడ్డికి అత్యధిక మెజారిటీ సాధించేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్రెడ్డిమాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రధానంగా ఎస్ఎల్బీసీ, లిఫ్ట్ఇరిగేషన్లను పూర్తి చేసి సాగు నీటితోపాటు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కుందూరు జయవీరరెడ్డి, డిసిసి అధ్యక్షులు కెశంకర్ నాయక్,సీపీఎం జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాస, కూన్రెడ్డి నాగిరెడ్డి, వారి పల్లి శేఖర్ రావు నేమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి, నగరపు పాండు మధురమెట్ల వెంకటేశ్వరరావు మట్టపల్లి సైదులు, తోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## గంగమ్మ దేవమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 29:-(నవభూమి ప్రతినిధి)మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో సోమవారం జరిగిన గంగ దేవమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డిలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ కంపసాటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు చిమట మల్లయ్య, రవి, పాపారావు, కంపసాటి మధుసూదన్, ముసలయ్య పాల్గొన్నారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఈరోజు మాటూరులో గడపగడపకు యేల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూర్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మాటూర్ గ్రామంలో గడప గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్ధి%శీ%చిన మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. వంగపల్లి మహేందర్ మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



## లాలాగూడ పోలీసులు, ఏఈఓ ఎస్ఎస్ టీం విస్తృత తనిఖీలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 29.... ఎంపీ ఎన్నికల నేపథ్యంలో లాలగూడా పోలీసులు, ఏఈఓ,ఎస్ఎస్ టీ టీం సంయుక్త ఆధ్వర్యంలో లాలాగూడ పిఎస్ పరిధిలోని ఇసుక బావి ప్రధాన రోడ్డు వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం పలు వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు.

## ఓయూ కు విద్యుత్తు నిలిపివేత నిర్ణయం దద్దమ్మ ప్రభుత్వానికి నిదర్శనం..బీఆర్ఎస్ రాష్ట్రా ఉపాధ్యక్షులు తుంగ బాలు



సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఏప్రిల్ 29....వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ లో నీళ్ళు, విద్యుత్తు లేదు అనే సమస్యతో సెలవులు ప్రకటించడం హేయం అని బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు మండి పడ్డారు. ఈ మేరకు ఆయన ఓయులో మాట్లాడుతూ గత నాలుగు నెలలు గా విశ్వవిద్యాలయంలో నీళ్ళు లేక కరెంట్ లేక సరైన వసతులు లేక , ఆహారం లో పురుగులు లాంటి సమస్యలతో విద్యార్థులు బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు అని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎన్నడు కూడా ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు. నేడు విద్యార్థుల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం అంటే వారికి చిత్తశుద్ధి ఏపాటి ఉందో సాక్షాత్కరిస్తుందని ఎద్దేవా చేశారు . పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వలన చాలా ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది.తక్షణమే నీటి కొరత, కరెంట్ కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేసి ఇచ్చిన సెలవు దినాలను ఉపసంహరించుకోవాలని అని యూనివర్శిటీ అధికారులు డిమాండ్ చేశారు .



**వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 29 ఇబ్రహీంపట్నం మండలంలోని కర్ణంగూడ, చెర్లపటేలాగూడ, కప్పపాడు, తులేకాలన్, మరియు ఎలిమినేడు గ్రామాలలోని పోలింగ్ బూతులలో ఓటర్ ఐడెంటి ఫికేషన్ ప్రతుల పంపినిని పర్యవేక్షీస్తున్న సెక్టార్ అధికారి గుర్రం ఇంద్రసేన రెడ్డి.**

# జగదీష్ రెడ్డి నిజాలు తెలుసుకొని మాట్లాడాలి

## కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్ దంపతులనే జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. వెంకట రెడ్డి



నడిగూడెం, ఏప్రిల్ 29,:(వార్త మిర్రర్) మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కై నిర్వహించిన రోడ్డు షో అట్టర్ ఫ్లాప్ అయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి ఏద్దేవా చేశారు. సోమవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ..మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రోడ్డు షో లో మాట్లాడిన ప్రతి మాట కూడా అబద్ధమని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నపుడు సంక్షేమ పథకాలు,కాళేశ్వరం ప్రాజెక్టు ముసుగులో ఎన్నో వందల కోట్లు అక్రమంగా సంపాదించుకొని ఎంపీ ఎన్నికల ప్రచారం లో జగదీష్ రెడ్డి గురువింద సామెత లాగా మాట్లాడుతుంటే నలుగురు నవ్వుతున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 150 రోజుల పాలనలో కోదాడ నియోజకవర్గంతో పాటు నడిగూడెం మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి రోడ్లు, డబల్ రోడ్లు, నియోజకవర్గం అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయలు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కూమర్ రెడ్డి సహకారం తో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి తీసుకొచ్చారని ఆయన తెలిపారు.నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు తీసుకోస్తున్న అభివృద్ధి కార్మికుల మీద అవాక్ లు చవాకుల్ పేలుతుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మండలం నుంచి 5000 మెజార్టీ, నియోజకవర్గం లో 60 వేల ఓట్ల మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని తన్ని తరిమేయడం జరిగిందని గుర్తు చేశారు.మీరు అభివృద్ధి చేస్తే ఆ స్థాయిలో మెజార్టీ ఎలా వస్తదో ఆలోచించుకో... పదేళ్ళు మంత్రిగా ఉండి ఈ మండలానికి నియోజకవర్గానికి నువ్వు చేసింది ఏమీ లేదు. ఈ మండలానికి నువ్వు ఎన్నిసార్లు వచ్చావో,గత ఎమ్మెల్యే ఒక మంత్రిని ఎన్ని సార్లు మండలానికి తీసుకొచ్చాడో జనాలకు తెలుసు అందుకే ఎమ్మెల్యే ఎన్నికల్లో కర్రు కాల్చి వార్త పెట్టారు..మే లో జరగబోయే ఎంపీ ఎలక్షన్లో మా అభ్యర్థికి వచ్చే మెజార్టీని చూసి నువ్వు ఈ నియోజకవర్గం ఈ రాష్ట్రంలో కూడా తిరగలేవని హెచ్చరించారు.

# భావ ప్రకటన స్వేచ్ఛ పై మతోన్మాదులు దాడిని ఖండించాలి... వంగపల్లి



సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 29 ...భారత రాజ్యాంగం కల్పించిన బావ ప్రకటన స్వేచ్ఛపై దేశ వ్యాప్తంగా మాట్లాడుతున్న కవులు,కళాకారులు, మేధావులు, రచయితలపై మతోన్మాద గుండాల దాడికి పాల్పడడం సిగ్గుచేటని ఈ దాడిని అందరూ ఖండించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయం విద్యానగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ... భారత ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ అనేది రాజ్యాంగం యొక్క మూల సూత్రం అని ఆ మూల సూత్రం ఆధారంగానే ఈ దేశం ఒక ప్రజాస్వామ్య యుతంగా, ఒక సెక్యులర్ దేశంగా కొనసాగుతుందని అన్నారు. అందులో భాగంగానే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు,రచయితలు కవులు ప్రజల హక్కులను కాపాడటం కోసం తమ వాణిని ఇనిపిస్తారని అన్నారు, కానీ అది నచ్చని మతోన్మాదులు దాడులకు తెగబడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న సెక్యూలర్ రైటర్స్ ఫోరం సమూహ రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సందర్భంలో హాల్ లోపలికి ఎబివిపికి చెందిన వారు వెళ్ళి బ్యానర్ చింపి, సభను అడ్డుకుని డా.పసునూరి రవీందర్, ప్రొఫేసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షూఫీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై దాడి చేశారు. ఈ దాడిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై, ముస్లింలపై, క్రిస్టియన్ లపై, రైతులపై కార్మికులపై దాడులకు తెగపడ్తుందని అవేదన చెందారు.ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల రిజర్వేషన్లన్ని తుంగలో తొక్కి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పచెప్పుతుందని ఆవేదన చెందారు. వీటిపై భాజపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు ఏది మాట్లాడినా వారిని దేశద్రోహులుగా, అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి దాడులకు తెగబడుతుందని నిన్న జరిగిన కాకతీయ యూనివర్సిటీ సంఘటన బట్టే తేట తెలమవుతుంది ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడి చేయడమే కాదు అక్కడ ఉన్న మహిళలపై అనుచితంగా వ్యవరించారు. తెలంగాణ రాష్ట్రంలో యూనివర్శిటీలో విద్యార్థి సంఘం పేరుతో ఎబివిపి ఆరాచాకాలు చేస్తోంది. రాష్ట్రంలో ప్రశాంతంగా యూనివర్శిటీలలో అకడమిక్ వాతావరణం, భావప్రకటనను హరించే చర్యలకు పాల్పడుతుందని అన్నారు. బిజెపి, ఆరెస్సె విద్యార్థి సంఘం ఎబివిపి రచయితలు, కవుల మీద భౌతిక దాడులు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని ఎమ్మార్పీఎస్ పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లేష్ చిలకమ్రి గణేష్ చాప కృష్ణ బల్గర్ హుస్సేన్ లక్ష్మి బంగారి శ్రీనాన్న, యాదన్న నర్సింహా శ్యామరావు, యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొట్ట పెంజర రమేష్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్, హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పిసిఎల్, షిప్ యార్డ్, కోరమండల్ కార్మిక చట్టాలను అములు చేయాలి , జి. ఓ ప్రకారం రేట్స్ ఇవ్వాలి




విశాఖపట్నం వార్త మిర్రర్ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కెఎస్వి కుమార్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. 138 సంవత్సరాల క్రితం కార్మికులు 8 గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున పోరాడారు .తమ ప్రాణాలు త్యాగం చేసి 8 గంటల పని దినాన్ని మరియు అనేక కార్మిక హక్కులని సాధించుకున్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకు తీసుకువచ్చింది అన్నారు. వీటి వలన కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, బేరసారాలు ఆడే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబడుతుందని అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఇతర ప్రభుత్వ రంగ సంస్థలయిన ఎల్ఐసి, బ్యాంకులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, గనులు అంతరిక్షం చివరకు దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఇదే గనక అమలు జరిగితే కార్మికులకు, ప్రజలకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలోని గత తెలుగుదేశం, ప్రస్తుత వైసిపి పార్టీలు అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాల జీవోను సవరించటం లేదన్నారు. రాష్ట్రంలోని కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం పథకం, వివోఎ తదితర ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఎంత్కైనా ఉందన్నారు. పాలకవర్గాలు కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగంచేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కొరకు, కార్మిక హక్కుల రక్షణ కొరకు.మే డే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ,ఈ ఎన్నికలలో కార్మిక వ్యతిరేకి అయిన బిజెపిని దానికి మద్దతు ఇస్తున్నటువంటి తెలుగుదేశం, జనసేన వైసిపి పార్టీలను ఓడిరచాలని కోరారు. మే డే రోజు ఉదయం 6 గంటల నుంచి అన్ని పరిశ్రమల వద్ద పని ప్రదేశాలలోనూ, నివాస ప్రాంతాలలోనూ, ఆటో స్టాండ్ లోను మేడే పతాకావిష్కరణ జరపి ఎక్కడికక్కడ సభలు జరుగుతాయన్నారు సాయంత్రం ఐదు గంటలకు గాజువాక శ్రీ కన్య సినిమా హాల్ జంక్షన్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం యావన్మంది పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## దళిత సోదరీ సోదరీమణులు ఆత్మీయక సమావేశాన్ని నిర్వహించనున్నారు



విశాఖపట్నం వార్త మిర్రర్ గాజువాక, ఏప్రిల్ 28: వచ్చేనెల రెండవ తేదీన గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టి సెల్ కమిటీ ఆధ్వర్యంలో మే 2 తేదీన సాయంత్రం 6 గంటలకు పెదగంట్యాడ ఎస్సి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణ వద్ద దళిత సోదరీ సోదరీమణులు ఆత్మీయక సమావేశాన్ని నిర్వహించనున్నారు.కార్యక్రమానికి గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ని ఆహ్వానించారు . ఎస్సీ సంఘాల నాయకులు ఆదివారం నివాసానికి వచ్చి ఆహ్వానించారు అనంతరం గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గుడివాడ అమర్నాథ్ ని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. మే 2 తేదీన జరగబోయే సమావేశానికి విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఝూన్సీకి, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డికి, గాజువాక ఎన్నికల పరిశీలకులు తిప్పల దేవన రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి , గంగులూరు రోజా రాణి , గంట్యాడ గురుమూర్తి , గంట్యాడ గోవిందరాజు, ములకలపల్లి వెంకటేష్, డాక్టర్ రాజారావు బోనీల జోసెఫ్ సాపయ్య బ్రహ్మయ్య, కంచర్ల శ్రీదేవి, టేకేటి శ్రీను , వంగలపూడి శ్రీను, కాకినాడ పెంటారావు , గంట్యాడ పైడిరాజు, ధనల ఉమా, పుల్లారావు , పోలీస్ అప్పారావు, శ్యాంబాబు, పెద్దాడ పండు తదితరులు పాల్గొన్నారు

# విశాఖ ఉత్తర లో కె. కె. రాజు గెలుపు



విశాఖపట్నం వార్త మిర్రర్ లో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ గారి ఆధ్వర్యంలో వైసిపి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కె.కె రాజు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వార్డు పరిధిలో అంబేద్కర్ కాలనీ ఇందిరమ్మ గృహాలు,వుడా కాలనీ కాలనీ-2 ఏకలవ్య కాలనీ, ఈస్ట్ పార్క్, కళింగనగర్ ప్రాంతం లో ఇంటింటా ప్రచారం చేసారు.ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు.రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ,,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు గారు,సిఖ్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్ ,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జి వి.రవిరాజు ,రాష్ట్ర,పార్లమెంట్, సిటీనాయకులు, సీనియర్నాయకులు, కార్పొరేటర్లు,పార్టీ మం డల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు ,వార్డు అధ్యక్షులు,రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్‌డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు,%జీజూ% మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా కొనసాగుతున్న కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం లికాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

వార్తమిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 29 భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయమే లక్ష్యంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచాల మండలంలోని చిత్తపూర్,లింగంపల్లి,ఆగపల్లి గ్రామాలలో సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదిసంవత్సరాలు అధికారంలో ఉన్న బారాస కెసిఆర్ నియంత్రుత్వపాలనకు చమర గీతంపాడి పామ్ హౌజ్ కు పంపిన ప్రజలు ఆదాని, అంబానీలకు,కార్పొరేటర్, సంస్థలకు దేశసంపదను దోచిపెట్టి నమోడీ పెట్రోల్,డీజీల్ ధరలు,గ్యాస్ ధరలు జిఎస్టి పేరుతో లక్షలాదిమంది చిరు వ్యాపారులనోట్లోమట్టికొట్టి నిరు ే ఎదల, ఉసురుపో సుకున్న మోడీకి తగినగుణపాఠం చెప్పేరోజు దగ్గర్లో ఉందని అన్నారు. బీజేపీ,బి.ఆర్.ఎస్ కులంపేరుతో, మతంపేరుతో ,ప్రాంతం ఎరుతో, దేశప్రజలమధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపు కోవాలని చూస్తున్నారని దుయ్యాబట్టారు తెలంగాణ ప్రజలుమే ధావులని, త్వరలో మోడీప్రభూత్వాన్ని బొందపెట్టి ఢిల్లీ కోటపై మువ్వన్నెల జెండా ఎగురావేస్తామని ధీమావ్యక్తం చేశారు.భారతదేశం అంటేనే ప్రపం చంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంవిభిన్న,మతాలు, విభిన్నకులాలు విభిన్నస స్మృతులనిలయం అన్నారు. రాహుల్ గాంధిని ప్రధానమంత్రిని చేయడమే మాలక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లోమండలఅధ్యక్షులు విజమూరి రాంరెడ్డి, ఆరుట్ల ఎంపీటీసీలు కావలి శ్రీవాస్, రాందాస్ నాయక్,పాక్స్ డైరెక్టర్ వెదిరేహన్మంత్ రెడ్డి శ్రీధర్ నాయక్ కోపషన్ సభ్యులు వాజిద్, గుండమోనిమల్లేష్,మోతిరాంనాయక్,మిద్దెశ్రీనివాస్ గౌడ్, దాసుగౌడ్,జిలమోని పాండు మాజి సర్పంచ్ రమాకాంత్ రెడ్డి,జైపాల్ రెడ్డి చేతాల సంజీవ, లింగంగౌడ్ సుమన్, రామకృష్ణ జె.సత్తయ్య, నూతనగంటిసదానందం,చీమల జంగయ్య యాదవ్ వి.ప్రేమాకర్ రెడ్డి, భరత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మాసయ్యగౌడ్ ఎ.రాజుగౌడ్ పండాలాసీను బాలునాయక్,మారసురేష్ కావలిధనుంజయ్ ఆగాపల్లిగ్రామ అధ్యక్షులు రాజు, సీనియర్నాయకులు ఏర్పులసంజీవ బద్దులబాలయ్య యాదవ్ బాలశివుడుగౌడ్ మండల్ వర్కింగ్ ప్రసిడెంట్ రాజు, మండల్ యూత్అధ్యక్షులు ఏర్పుల సురేష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్కుమాళ్ళ కల్పన,దూ సరిలావణ్య, మొరంనాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతా అవలీలగా..

## ఫిల్ సాల్ట్ మెరుపు అర్ధ శతకం

**7 వికెట్లతో ఢిల్లీ చిత్తు..వరుణ్‌కు మూడు వికెట్లు**



కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్‌లో చివరి ఆరు మ్యాచ్‌ల్లోనూ 200కు పైగా స్కోర్లు నమోదు కాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ చేసింది కేవలం 153 పరుగులే. దీంతో ఈ సునాయాస లక్ష్యాన్ని కోల్‌కతా నైట్‌రైడర్స్ అవలీలగా ఛేదించింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 68) తుఫాన్ ఇన్నింగ్స్‌తో పవర్‌ప్లేలోనే సగానికి పైగా రన్స్ అందించాడు. ఫలితంగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కేకేఆర్ ఏడు వికెట్లతో ఘనవిజయం సాధించింది. దీంతో 12 పాయింట్లతో రెండోస్థానంలో నిలిచిన కోల్‌కతా ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకుంది. ముందుగా ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 153 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 35 నాటౌట్), పంత్ (20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27) మాత్రమే రాణించారు. వరుణ్ చక్రవర్తికి మూడు.. హర్షిత్, వైభవ్ అరోరాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ ఛేదనలో కోల్‌కతా 16.3 ఓవర్లలో 3 వికెట్లకు 157 పరుగులు చేసి గెలిచింది. శ్రేయాస్ (23 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 33 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్ (23 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 26 నాటౌట్) ఆకట్టుకున్నారు. అక్షర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా వరుణ్ చక్రవర్తి నిలిచాడు.

**సాల్ట్ జోరు:**

కోల్‌కతా ఓపెనర్ సాల్ట్ ఎప్పటిలాగే తన ధాటిని కొనసాగిస్తూ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌నే సంచలన రీతిలో ఆరంభించాడు. విలియమ్స్ వేసిన ఈ ఓవర్‌లో అతడు 4,6,4,4తో 23 రన్స్ రాబట్టడంతో ఢిల్లీ ఓటమి ఖాయమనిపిం చింది. రెండో ఓవర్‌లోనే సాల్ట్ అవుటవ్వాల్సి ఉన్నా మిడాన్‌లో విలియమ్స్ క్యాచ్ వదిలేశాడు. ఈ చాన్స్‌ను సద్వినియోగం చేసుకుంటూ మూడో ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లు బాదిన సాల్ట్.. ఆరో ఓవర్‌లో 4,6,4,4తో 26 బంతుల్లోనే ఫిఫ్టీని పూర్తి చేశాడు. ఈ బాదుడుకు కేకేఆర్ పవర్‌ప్లేలో 79 పరుగులతో నిలిచింది. అనంతరం వరుస ఓవర్లలో స్పిన్నర్ అక్షర్ పటేల్.. నరైన్ (15), సాల్ట్‌ల వికెట్లు తీయగా, వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన రింకూ సింగ్ (11) కూడా త్వరగానే నిష్క్రమించాడు. పదో ఓవర్‌లో విలియమ్స్ అతడి వికెట్ తీశాడు. కానీ అప్పటికే పటిష్ట స్థితిలో ఉన్న కోల్‌కతాకు కెప్టెన్ శ్రేయాస్, వెంకటేశ్ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడి 16.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

**బౌలర్లదే హవా:**

భారీ ఛేదనను ప్రత్యర్థి ముందు ఉంచాలన్న లక్ష్యంతో టాస్ గెలవగానే ఢిల్లీ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ బరిలోకి దిగాక కోల్‌కతా బౌలర్లను ఎదుర్కోవడంలో బ్యాటర్లు దారుణంగా తడబడ్డారు. ఒక్కరు కూడా నిలకడగా ఆడలేక, వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయారు. కానీ టెయిలెండర్ కుల్దీప్ మాత్రం చివర్లో జట్టు పరువు కాపాడే ఇన్నింగ్స్ ఆడాడు. పేసర్ వైభవ్ అరోరా ఆరంభంలోనే రెండు వికెట్లతో దెబ్బతీయగా.. మధ్య ఓవర్లలో స్పిన్నర్ వరుణ్ ప్రభావం చూపాడు. దీంతో ఓ దశలో 150 పరుగులు కూడా కష్టంగానే అనిపించింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ పృథ్వీ షా (13) మూడు ఫోర్లతో ఆహా.. అనిపించినా అరోరా తన వరుస ఓవర్లలో షా, హోప్ (6) వికెట్లను తీశాడు. ఇక 6,4తో జోరు చూపిన హిట్టర్ ఫ్రేజర్ (12)కు స్టార్క్ షాకిచ్చాడు. ఈ దశలో అభిషేక్ పోరెల్ (18) 4,6,4తో 16 రన్స్ సాధించడంతో పవర్‌ప్లేలో ఢిల్లీ 67/3తో ఫర్వాలేదనిపించింది. అప్పటికి రన్‌రేట్ బాగానే ఉన్నా వికెట్లు కాపాడుకోవడంలో విఫలమైంది. పోరెల్-పంత్ నాలుగో వికెట్‌కు అందించిన 31 పరుగులే అత్యధికం. వరుసగా పోరెల్, పంత్, స్టబ్స్ (4), అక్షర్ (15), కుశాగ్ర (1) ఇలా వచ్చి అలా వెళ్లడంతో 111/8 స్కోరుతో డీసీ పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే కుల్దీప్ మాత్రం బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ 16వ ఓవర్‌లో 6,4తో 16 రన్స్ అందించాడు. అలాగే రసిక్ (6)తో తొమ్మిదో వికెట్‌కు 29 పరుగులు అందించడంతో పాటు, ఆఖరి బంతి వరకు మ్యాచ్ తీసుకెళ్లి జట్టు స్కోరును 150 దాటించాడు.

**స్కోరుబోర్డు**

ఢిల్లీ: పృథ్వీ షా (సి) సాల్ట్ (బి) వైభవ్ 13, ఫ్రేజర్ (సి) వెంకటేశ్ (బి) స్టార్క్ 12, అభిషేక్ (బి) హర్షిత్ 18, హోప్ (బి) వైభవ్ 6, పంత్ (సి) శ్రేయాస్ (బి) వరుణ్ 27, అక్షర్ (బి) నరైన్ 15, స్టబ్స్ (సి) సాల్ట్ (బి) వరుణ్ 4, కుశాగ్ర (సి) సాల్ట్ (బి) వరుణ్ 1, కుల్దీప్ (నాటౌట్) 35, రసీక్ (సి) శ్రేయాస్ (బి) హర్షిత్ 8, విలియమ్స్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 13బీ మొత్తం: 20 ఓవర్లలో 153/9బీ వికెట్లపతనం: 1-17, 2-30, 3-37, 4-68, 5-93, 6-99, 7-101, 8-111, 9-140బీ బౌలింగ్: స్టార్క్ 3-0-43-1, వైభవ్ అరోరా 4-0-29-2, హర్షిత్ రాణా 4-0-28-2, సునీల్ నరైన్ 4-0-24-1, వరుణ్ చక్రవర్తి 4-0-16-3, రస్సెల్ 1-0-10-0.

కోల్‌కతా: సాల్ట్ (బి) అక్షర్ 68, నరైన్ (సి) ఫ్రేజర్ (బి) అక్షర్ 15, రింకూసింగ్ (సి) కుల్దీప్ (బి) విలియమ్స్ 11, శ్రేయాస్ (నాటౌట్) 33, వెంకటేశ్ (నాటౌట్) 26, ఎక్స్‌ట్రాలు: 4బీ మొత్తం: 16.3 ఓవర్లలో 157/3బీ వికెట్ల పతనం: 1-79, 2-96, 3-100బీ బౌలింగ్: లిజాడ్ విలియమ్స్ 3-0-38-1, ఖలీల్ అహ్మద్ 3-0-28-0, రసీక్ సలామ్ 2.3-0-30-0, అక్షర్ పటేల్ 4-0-25-2, కుల్దీప్ యాదవ్ 4-0-34-0.

# సంజూకే తొలి ప్రాధాన్యం

**కీపర్ పోటీలో పంత్, రాహుల్, ఇషాన్.. టీ20 వరల్డ్‌కప్ జట్టు ఎంపిక నేడు**



న్యూఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో తలపడే భారత జట్టును నేడో.. రేపో ప్రకటించబోతున్నారు. ఈ జాబితాలో వికెట్ కీపర్‌గా తొలి ప్రాధాన్యం సంజూ శాంసన్‌కే దక్కనుందని సమాచారం. మరోవైపు ఈ స్థానం కోసం రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ కూడా పోటీలో ఉన్నారు. అయితే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న శాంసన్ చక్కటి ఫామ్‌లో ఉన్నాడు. తాజా సీజన్‌లో ఇప్పటిదాకా 161.08 స్ట్రయిక్ రేట్‌తో 385 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు అర్ధసెంచరీలున్నాయి. పంత్ సైతం ఫామ్ కనబరుస్తున్నా అతన్ని రిజర్వ్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. కేవలం ఐపీఎల్ ఫామ్‌నే కాకుండా ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని బోర్డు అధికారి తెలిపాడు. యువ పేసర్ మయాంక్ యాదవ్ బౌలింగ్ వేగం సెలెక్టర్లను ఆకట్టుకున్నా అతడు గాయంతో బాధపడుతుండడంతో బెర్త్ దక్కడం కష్టమే. ఇక టాప్-4లో రోహిత్, యశస్వి జైస్వాల్, కోహ్లీ, సూర్యకుమార్ ఎంపిక దాదాపు ఖాయమే. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు శివమ్ దూబే, రింకూ సింగ్‌ల నుంచి గట్టి పోటీనే ఎదురవుతోంది. పైగా పాండ్యా పూర్తి స్థాయిలో బౌలింగ్ చేయలేకపోతున్నాడు. జడేజా, కుల్దీప్ స్పిన్నర్ల పాత్ర పోషించనుండగా, పేసర్లుగా బుమ్రా, అర్ష్‌దీపలతో పాటు మూడో స్థానం కోసం అవేశ్, సిరాజ్‌ల మధ్య పోటీ నెలకొంది.

# పారిస్ ఒలింపిక్స్‌కు ఏడుగురు భారత షట్లర్లు

**సింధు, ప్రణయ్, లక్ష్య సేన్‌కు చోటు**

**డబుల్స్‌లో సాత్విక్, అశ్వినీ జోడీలు**

**శ్రీకాంత్‌కు మళ్లీ నిరాశే**



న్యూఢిల్లీ: మాజీ వరల్డ్ చాంపియన్ పీవీ సింధు సహా ఏడుగురు భారత షట్లర్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల్లో హెచ్ఎస ప్రణయ్, లక్ష్యసేన్‌లు ఎప్పుడో తమతమ బెర్త్‌లను ఖరారు చేసుకొన్నా.. కటాఫ్ డేట్ అయిన సోమవారం అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అధికారికంగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం 2023, మే 1 నుంచి 2024, ఏప్రిల్ 30 వరకు సాగే ఒలింపిక్ సైకిల్‌లో.. డెడ్‌లైన్ లోపు వరల్డ్ ర్యాంకింగ్స్‌లో టాప్-16లో ఉన్న వారు పారిసకు అర్హత సాధిస్తారు. ఈ నేపథ్యంలో 12వ ర్యాంక్‌లో నిలిచిన సింధు.. 9, 13 ర్యాంక్‌లు సాధించిన ప్రణయ్, లక్ష్య సేన్‌లు అర్హత సాధించారు. సూపర్ ఫామ్‌లో ఉన్న డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జంట మూడో ర్యాంక్‌లో నిలిచి ఒలింపిక్ బెర్త్‌ను సొంతం చేసుకొంది. కాగా, మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జంట 13వ స్థానంతో జాక్‌పాట్ కొట్టేయగా.. ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీకి నిరాశే ఎదురైంది. ఈ ఏడాది పేలవ ప్రదర్శన చేసిన కిదాంబి శ్రీకాంత్ కూడా అర్హత సాధించలేక పోయాడు. శ్రీకాంత్ గత టోక్యో ఒలింపిక్స్‌కూ దూరమైన సంగతి తెలిసిందే.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038